# శరత్ చెప్పిన కథలు

తెనిగింపు: సాంబశివరావ్, బొబ్జి



# పెళ్ళిసందడి

"యమున" పత్రికా కార్యాలయం అది. ప్రతిరోజులాగే ఆ వేళ సాయంకాలం కూడా చాలామంది సమావేశమయ్యారు. 'యమున' పత్రికా సంచాలకుడూ, శ్రేయోభిలాషులూ చాలామంది వున్నారు. శరచ్చంద్రుడు కూడా వొచ్చాడు. రకరకాల ఉబుసుపోక కబుర్లెన్నో మాట్లాడుకుంటున్నారు. అంతలో సురేంద్ర మోహనముఖోపాధ్యాయుడు తనేదో వూళ్ళో పెళ్లిసంబంధం కుదిర్చి ఆ వూరికి తర్లివెళ్ళినప్పుడు పడ్డ అగచాట్ల గురించిన కథ చెప్పాడు. ఆయన చెప్పినకథ ఆలకించి శరచ్చంద్రుడిలా అన్నాడు:—

"ఓస్ - ఇంతేనా? - ఇదేమంత ఘనకార్యంలెండి. నేనో పెళ్ళిసందర్భంలో పడ్డ పాట్లు చెప్తా, వినండి:—

అరోజుల్లో చాలనాళ్లుగా కలకత్తాలోని 'మెస్'లో వుంటున్నా. అక్కడ నాసరివుజ్జీగాళ్లు చాలామందున్నారు. వాళ్ళకీ నాకూ కత్తు బాగా లిసింది. అంతా ప్రాణస్నేహితులమైపోయాం. వాళ్ళలో ఒకరిల్లేమో 'బారాసాత్'లో వుంది. అతగాడు తన పెళ్ళికి మా అందర్నీ పురమాయించాడు. పెళ్ళి పెద్దలమై వూరేగింపులో ముందు నిలబడాలన్నమాట. పెళ్ళికూతురు గలవాళ్లేమో శ్రీరాంపురంలో వున్నారు. పెళ్ళికొడుకుతోబాటు బారాసాత్ నించి శ్రీరాంపురాని కెళ్లడం మావల్లనయేపని కాదుగా మరి! అందుకని ఎవరిపనులు వాళ్ళు ముగించుకుని రైలెక్కి తిన్నగా శ్రీరామపురంస్టేషను చేరుకోవాలనుకున్నాం. మా నేస్తగాడు మా అయిదుగురికీ ఇంటర్ క్లాసు రిటర్న్ టిక్కెట్లు ముందే కొనిచ్చి రెణ్ణాళ్లకిందటే ఊరెళ్ళిపోయాడు. వెళ్లేముందు గులాబీరంగు శుభలేఖకూడా ఒకటిచ్చి, ఇలా అయినా సరే తనపెళ్ళికి తప్పకుండా రావాలని మరీమరీ కోరి చెప్పాడు.

పెళ్ళినాడు పనిపాట్లన్నీ కాస్త పెందలాడే ముగించుకుని ఇంకా సాయంత్రం కాకముందే బయటపడ్డాను.

రైలెక్కి శ్రీరాంపురం స్టేషను చేరుకునేప్పటికప్పుడే బాగా చీకటిపడింది. టికెట్ కలెక్టరుకి అరటిక్కట్లిచ్చి స్టేషన్నుంచి బయటపడ్డాం. శ్రీరాంపురమయితే వొచ్చేశాంగానీ ఎక్కడికెళ్ళటం? పెళ్ళికొడుకిచ్చిన గులాబీరంగు శుభలేఖ మాలో యెవ్వరూ తీసుకురాలేదాయను! అంతా మరిచిపోయారు. ఆఖరికా పెళ్ళికూతురు తండ్రిపేరేవిటో కూడా యెవ్వరికీ యాదాస్తు లేదు. అప్పుడిక మా గతేలావుంటుందో మీరే ఆలోచించండి.

అయినా యేం చెయ్యగలం? ఏదో కాస్త గుండె తమాయించుకున్నాం. పెళ్ళంటే వూళ్ళో అందరిళ్లలోనూ జరగదుగదా! అందుకని అలా దారింట వెళ్తూంటే, ఏయింటి గడపముందు పెళ్ళిపందిరీ, తోరణాలూ, తూర్ణాలూ కనిపిస్తే, అక్కడడిగి తెలుసుకోవొచ్చునని అందరం తీర్మానించుకుని అక్కణ్నుంచి కాళ్ళీడ్చుకుంటూ బయల్దేరాం. అలా వూళ్ళోవుండే రాదార్లన్నీ కాలుగాలిన పిల్లిలా తిరిగి గాలించాం గాని పెళ్ళివారిల్లొక్కటీ అవుపించలేదు. ఛీ, శ్రీరాంపురంలో వుండే తల్లిదండ్రాదులెంత నిర్దయులు! కూతురుపెళ్ళికి పందిరి సైతం వెయ్యకుండా పెళ్ళిచేసెయ్యాలనుకున్నారు గామోసని, ఓమారు వాళ్లని తిట్టుకున్నాం.

మాకేం పాలుపోక యెక్కడికెళ్తున్నామో తెలీకుండా తిరుగుతున్నాం. అంతలో దటుక్కున యేదో సందులోంచి పెళ్ళి బాజాలు వినిపించాయి. దాంతో ఎండకెండిన ఆకులకి మళ్లీ నాడిపోయిన మా గుండెల్లో తొలకరి చిలకరించినట్టయింది. ప్రాణాలు గభాల్న లేచివచ్చాయి. కెనాక్. అదే ఆడపిల్లగలవాళ్ల యిల్లయివుంటుందనుకుని, మేమంతా ఆ యిల్లు వెతుక్కుంటూ బయల్దేరాం. ఆఖరికా యింటికెళ్ళి చూశాం. మండువాలో చాలామంది జనం వున్నారు. వరుడికోసం మాంచి విలువైన ముఖమల్ దిండ్లు గలిగిన సోఫా వేశారు. కాని వరుడి జాడమాత్రం తెలీలేదు. పెళ్ళిలగ్నం సాయంత్రం తర్వాతేమో మరి!—అందుకే పెళ్ళికొడుకెక్కడో లోపలే వున్నట్టుందనుకున్నాం.

ఇంట్లోపల చూస్తే జనం కిటకిట్లాడిపోతున్నారు. ఎవరొచ్చారో, ఎవరుపోతున్నారో యెవ్వరూ పట్టించుకోవటంలేదు. మమ్మల్ని కూడా అలానే యెవ్వరూ పరామర్శ చెయ్యలేదు. అక్కడున్నవాళ్లని మాత్రం మాకేం తెలుసు, పెళ్ళికొడుకయితే యిట్టే పట్టేయగలం గాని; అయినా పరామర్శచేసి గౌరవించాల్సిన అవసరమేఁవిటుంది గనక! మేం పెళ్ళికొడుకు తరఫునుంచి వొచ్చిన పెద్దమనుషులం. కాబట్టి విందు భోజనాలవీ దండిగా జరిగాయి. సుష్ఠుగా పీకలమొయ్యా భోంచేసి 'త్రేవ్' మంటూ త్రేన్చి పెళ్ళిపందిట్లో ఓవారని ఆయాసంగా జారగిలబడ్డాం. కాస్సేపయాక యెవరో అబ్బాయి పెళ్ళికొడుకు నాశీర్వదిస్తూ రాసిన పద్యరత్నాల పేపర్లు పంచిపెడ్తూ మాకూ ఒకొక్కటందించిపోయాడు. అందులో పద్యరత్నాలు చదివేసరికి మా పంచప్రాణాలూ పట్టుమని యెగిరిపోయాయి. అసలా పెళ్ళికొడుకు పేరు 'పాల్.' మావాడి పేరేమో చక్రవర్తి. అంటే నాటికి మాటయిరవైపాళ్లు శుద్ధ శ్రోత్రియ బ్రాహ్మలన్నమాట. ఇది తెలిసికూడా యిహ అక్కడెలా సిగ్గులేక కూర్చుంటాం. అందరికళ్లూ కప్పి యెలాగో అక్కణ్నుంచి నింపాదిగా జారుకుని బయటపడ్డాం.

కన్ను చించుకున్నా కనిపించని కాటుకలాంటి చీకటి - మా మనసులు విచారంతో మరీ చీకటయాయి. దార్లో కనబడ్డవాళ్ళందర్నీ, "అయ్యా, ఇక్కడెక్కడయినా బ్రాహ్మల పెళ్లవుతూందా? కాస్త చెప్పండీ, మీకు పుణ్యముంటుంది" అంటూ అడగడం మొదలెట్టాం. ఇది విని కొంతమంది విసుక్కుని ఈసడించుకుంటూ పోయేవాళ్లు. మరి కొంతమంది మమ్మల్ని చూసి వేళాకోళంగా నవ్వుకుంటూ పోయేవాళ్ళు. ఇంకా కొంతమంది మా వేపు యేదో అనుమానంగా చూసేవాళ్లు. అలాంటప్పుడిహ మా అవస్థ యేఁవని చెప్పాలి. ఎవర్నడిగినా చెప్తేగా!

అఖరికో పుణ్యాత్ముడికి మామీద జాలికలిగింది. మా వ్యవహారమంతా చూసి,




తయారు చేయువారు:
జెరార్డ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్,
88, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

LEUCODERMA
(శ్వేత కుష్ఠు)

వలన యింతమాత్రం భయపడనక్కర లేదు. మా వద్ద గల ప్రఖ్యాతి ఆయుర్వేద ఔషధములు సులభముగా, నమ్మకంగా తెల్ల, ఎఱ్ఱ మరేరకమైనమచ్చల నైన, శరీరంలో యే భాగమునందున్నా పోగొట్టును. వేనకు వేలు మా మందుల విజయమునుగూర్చి ప్రశంసిస్తున్నారు. పైపూత, లోనికి మందు సీసా 1 టికి

రు. 7/- మాత్రమే.

Vaidyaraj Ramsharam Lalgupta
(AP.)PO. Rajdhanwar(H.Bagh)

కువారి మాత్రలు (Regd)

ఋతుకాలములో అనేక బాధలుపడే స్త్రీలకు అనుకూలమైన ఔషధం సాదా రు. 3. స్పెషల్ రు. 5. ఎక్‌స్ట్రా స్పెషల్ రు. 8. పెద్ద మందుల షాపులన్నింటిలో దొరుకును.

P. Devee & Co.. (AP) Calcutta 40

పెరీరావారి
షిమార్
కుటుంబానికంతా
ఉపయోగపడు దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
పెర్‌ఫెర్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7

# ★ పెళ్ళి సందడి ★

"ఇంతకూ పెళ్ళికొడుకువాళ్ళు తిరిగి వొచ్చారంటున్నారే! ఏవూర్నుంచి వొచ్చారు?" అని అడిగాడు.

"వారాసాశ్ నుంచి" అన్నాం ఆత్రుతగా.

అతగాడు అరగంట సేపాలోచించి అటూ యిటూ తిప్పి మాకోయింటి ఎడ్రసిచ్చాడు. అతగాడిచ్చిన ఫోకట్టా చూస్తే యీ పెళ్ళిసంగతి తెలిసే వుంటుందనుకున్నాం. పరసంటే పరేసగ అతగాడు చెప్పిన ప్రకారం యెన్నో సందులూ, గొందులూ తిరిగి తిరిగి మొహాలన్నీ సొమ్మసిల్లి సోలిపోయేవేళకో పెళ్ళియిల్లు చేరుకున్నాం. మళ్ళా యెక్కడ పొరపాటు పడ్డామో అనకుని ముందుగా ఆ యింట్లో వాళ్ళనడిగాం. అడిగితే పెళ్ళికొడుకు పేరు చక్రవర్తేనని తెలిసింది.

ఇహానేం! ముమ్మూర్తులా మనవాడే; కష్టపడి కాళ్ళరిగిపోయేట్టు తిరిగినా ఆఖరికి అసలు గమ్యానికే చేరుకొన్నామన్న సంతృప్తి కలిగింది మాకు.

ఆ పెళ్ళింటిముందు పెద్ద మండువావుంది. రోడ్డుదాటుకుని ఆ లోపలికెళ్ళాలి. మండువాలో జనం చాలామందున్నారు. మరి పెళ్ళంటే మాటలా పాపం!—నాలుగురకాల వాళ్ళూ నాలుగుపేటల్నుంచీ చేర్తారాయెను. అందుకని గోలా, గుంపూ తప్పదు మరి!

అయినా న్యాయంబట్టిచూస్తే పెళ్ళిపందిట్లోనే జనం సందడి వుండాల్సింది. కానీ అసలక్కడెవరూ లేరు. అప్పుడే అంతా ఖాళీ అయిపోయినట్టు వుపించింది. అదిచూసి మాకేం పాలుపోలేదు. లోపలచూస్తే యేదో హైరానా పడ్తున్నారు. ఒహారిద్దర్ని అడిగా లగ్గానికిముందేమో కట్నంవిషయంలో పెళ్ళికొడుకువాళ్ళూ, పెళ్ళికూతురువాళ్ళూకమామీషుపడి, మాటలేవో మిగలజెప్పుకుని పెద్ద వీరాంగం జరుపుకున్నారట! పెళ్ళికూతురికి చేసిన రవ్వలపట్టెడలో అరతులం బంగారం కొరతగావుందని వరుడి తరఫువాళ్ళు వంకలు పెట్టి బంగారాంటి పెళ్ళిని రసాభాస చేశారట! వరుడితండ్రేమో వగుణ్ణి పెళ్ళిపీటల మీంచి బరబరా లాక్కెళ్ళిపోయాట్ట! కొంతసేపాగయితేనేం ఆ యిరుకు పోరుకున్న పెద్దమనుషులంతాచేరి యిద్దరిమధ్యనూ రాజీ కుదిర్చారట. ఆ రాత్రికి రాత్రి, ఏదైనాసరే కొరతబంగారాన్నెలాగో భర్తీచేసిందుకు పెళ్ళికూతురుగలవాళ్ళు వరుడికి రెండొందల యాభైరూపాయిలు లిచ్చేందుకొప్పించారట. పిల్లతాలూకు మేనమామ నగలు తాకట్టుపెట్టి నగదు తీసుకొచ్చేందుకు వప్పుడే వెళ్ళాట్టకూడాను; ఇక్కడచూస్తే ముహూర్తం ముంచుకొస్తోంది. అదికాస్తా దాటిపోయిందంటే యినంతా వృథాయేగా! అందుకని పెళ్ళితతంగం యధావిధిగా ఆరంభమయింది.

అయినాకాని, తరలివచ్చిన పెళ్ళికొడుకు తాలూకువాళ్ళు బుద్ధిబద్ధంలేకుండా చేసిన ఈ అఘాయిత్యపు పనికి, మా అందరికీ మహా చిర్రెత్తుకొచ్చింది సుమండీ! అది జరిగినప్పుడుగాని మేంవుండుంటే వాళ్ళనేం చేసిపోసి వాళ్ళమో! అయినా ఈకయ్యం కాస్తా చల్లారిపోయిందిగా! అందుకని యీ సమయంలో తవ్వాయిలు పెట్టుకోడం తగు మనుషులపని కాదని నోరుమూసుకుని వూరుకున్నాం.

చెప్పుజోళ్ళుతీసి బయటపెట్టి పెళ్ళివిడిదింట్లో ఒమూలకెళ్ళి కూచున్నాం. వూరంతా తిరిగి తిరిగి కాళ్ళు రోళ్ళయిపోయాయి. తిప్పటమూలాన బాగా అలసిపోయివున్నాం. దానికితోడు ఆకలితో కడుపులో పేవులన్నీ పెళ్ళివీర్ణాలకు మళ్ళే ఫెళఫెళధ్వనులు చేస్తున్నాయి.

లోపల పెళ్ళి మండపంలో ఏకనాదంగా శంఖంవూదటం మొదలెట్టారు. కాస్సేపటికది ఆగిపోయింది. వీర్ణాలమోతకూడా ఆగిపోయింది. లగ్నం దాటిపోకుండా పెళ్ళయిపోయిందేమో ననుకున్నాం. అంతలో లోపల్నుంచి పెళ్ళికొడుకుతాలూకు వాళ్ళలో నలుగురైదుగురు పెద్దలు గబగబా బయటకొచ్చారు. వాళ్ళమొహాలుచూస్తే బాగా మాగిపోయిన క్రపెండలం దుంపల్లా వున్నాయి. వాళ్ళు కాస్తనోటిదాటీగల వాళ్ళేమో! ఎదటివాళ్ళని సుళువుగా తిటడంలో సార్వభౌమత్వం వాళ్ళకుందని స్పష్టమవుతోంది... వాళ్ళంతా పెళ్ళికూతురు తరఫు పెద్దమనిషాకాయనపై అమ్మలక్కల్లా అమాంతంగా విరుచుకుపడి "హిం—ఏం బతుకయ్యామీది. మా నిన్నదగ్గర రోజా మేం పారేసే ఎంగిలిమెతుకులపాటి విలువలేదు మీకు. ఏం యిప్పటికైనా ఆ సొమ్ము ముట్టజెప్తారా, లేదా?" అంటూ హుంకరించి మరీ అడిగారు.

ఆ వ్రైరి ముండావాడు పాపం ప్రాణాలు బిగబట్టుకుని "అయ్యా, తొందరపడకండి, మీ డబ్బెక్కడికీ పోతుంది. తలతాకట్టు పెట్టయినా అణాపైసాల్తో యిచ్చేస్తాం. పిల్లతాలూకు మావయ్య అందుకే తిరుగుతున్నాడు. ఈపాటి కప్పుడే వొచ్చేస్తూనే వుంటాడు. కోపగించకుండా కూచోండి. భోజనాలవీ వొడ్డిం చేశారు కూడాను" అంటూ అపళంగా చరచరా

## మీ సొమ్మునకు మేలైన విలువ




మీరు కొనుటకు వెచ్చించిన సొమ్ములోని ప్రతి రూపాయికి ప్రతిఫలముగా మీకు నెలలకు తరబడి శ్రమనీయక, అధికకాలం పనిచేసే బ్యాటరీయే సరసమైన ధరగల బ్యాటరీ. ఈ పనినే సవ్యంగా చేసేది సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ తయారీలో నిశితమైన పరీక్షలకు గురిచేయబడినది గాన, ఎక్కువ శక్తి నిల్వచేసి, శక్తివంతంగా పనిచేయునట్లు నిర్మింపబడినది.

* అధికకాలం మనగల పి వి 95 అలాయిప్లేట్లు
* సామాన్యంగా చెడిపోని పోర్విక్ సెపరేటర్లు
* తాకిడికి తట్టుకొనగల గట్టి రబ్బరుకంటెయినర్లు

# సిల్వర్ ఎక్సైడ్

IS 395

ఇతర బ్యాటరీలు నిల్చినా ఇదిమాత్రం ఇంకా పనిచేస్తూంది.

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్

EBSC 21

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2
బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికిందరాబాదు.

# కాల్గేట్ బేబి పౌడరు




## పిల్లల చర్మమును చాల సుఖముగా నుంచును!

అనేక వేల మంది గృహిణులచే కొనియాడ బడిన అత్యుత్తమమైన శమనపరచే సువాసనగల పౌడరు!


# పెళ్ళి సందడి

యింట్లోకెళ్ళిపోయాడు.

భోజనాలవీ పోడించేశారన్నమాట మాకాసమయంలో వరాలమూటలా అనిపించింది. అంటే అంత ఆకలితో అవురావురు మంటున్నాం. ఇంట్లోకెళ్ళిన ఆ మహానుభావుడు ఎంత వెంటనే బయటికొచ్చి మమ్మల్నందర్నీ మళ్ళీ ఆహ్వానిసాడా అని వెయ్యి కళ్ళు పెట్టుకుని యెగురు చూసుకుంటూ వున్నాం.

కాని యిలా అనుకున్నంతలోనే హంస పాదుపడింది. గబుక్కున యింట్లోనుంచి వురుములురుముతున్నట్టు పెద్ద పెద్ద అరుపులు వినిపించాయి. కాస్సేపటికా వురుములు కాస్తామారి, పిడుగులు పడ్తున్నట్టుకూడా అనిపించింది.

"తింటార్రా, యెందుకు తినరూ! యెంగిలాకులు నాకిన మొహాల్లారా తింటారు. మీ బడాయి తంపచెయ్యా. మాకు తెగని బతుకా మీది. పైని పటారం-లోన లొటారం. వుస్తే కాస్తా మడిచేశారు. కనక పెళ్ళికొడుకు యీ క్షణంనుంచి మావాడు. ఇవాతిందురు గాని రండి. ఇప్పుడే మీ వాళ్ళ చిత్రికపట్టి చీరేస్తాం. మీనోళ్ళు విడగొట్టి కవుపులు రెండూ దబాయించి, తాటకమ్మలు చీరినట్టు చీరేస్తాం, నోళ్ళు వెలక్కాయ నొక్కినట్టు నొక్కేస్తాం. వుండండి. ఒరేయ్ వారీస్, కన్నయ్యా, నవీన్, గింటూ, ఇలారండ్రా, వీళ్ళబడా యేవిటో చూసేద్దాం. పెరట్లో బాణాకర్రలున్నాయ్. పట్టుకొచ్చి ఒక్కొక్కణ్ణే కుళ్ళబొడిచేయండి; దరిద్రగొట్టు పిండాలు. అప్పటిగ్గాని వీళ్ళకి డబ్బుజబ్బు వొదల్దు" అంటూ పెళ్ళికూతురు తండ్రి పెద్దమనిషెవరో చమ్చుతెగేస చెప్తున్నాడు.

ఈ హంగామా వినేసరికి మా గుండెలు రెండు చెక్కలైపోయాయి. మా ఆకలి యెక్కడిదక్కడే పటాపంచలైపోయింది. మొదట్లో మేం అదంతా వేళాకోళమేమో అనుకున్నాంగాని అంతలో నిజంగానే అయిదారుగురు మాంచి అక్షౌహిణీల్లాంటి మీసాల్దొర్లు బాణాకర్రలు పట్టుకుని అక్కడ తయారయిపోయారు. పళ్ళకిలింపులూ, సకిలింపులూ, బూకరింపులూ, తిలపంకింపులూ, గోండ్రింపులూ, ఖండ్రింపులూ రెండు పక్కల్నుంచీ వినిపించాయి. పూర్వజన్మలో బాకీ వున్న తిట్లూ, చీవాట్లూ ఇరుపక్షాలవారూ అణా పైసాలతో సహా జమలు చేసేసుకున్నారు. ఇంకేంవిటి? ఏక చెండ్రుకోడం! ఏక యెద్దవా! ఆ తిట్లు విన్లేక మా చెవులు ఘుడులడిపోయాయంటే నమ్మండి. ఒహటే రావణాగోల!

కనిపించిన కర్రలూ, కత్తిపీటలూ అన్నీ ఆ సమయంలో యుద్ధానికి ఆయుధాలుగా

బయటికొచ్చాయి. ఒకాయేమో కత్తిపీటని బాణాకర్రలా తిప్పేస్తున్నాడు. మరోవాడు గొంతుకి మిరపకాయ రాచుకున్నట్టు తిట్ల దస్తరం విప్పి తెగ తిడ్తూ అరుస్తున్నాడు. ఇంకోవాడేమో సాదిరవాళ్ళని పూరిపుచ్చుకుని ఒపాకాయెల్లా లెంపకాయలు పేల్చేస్తున్నాడు. మరోవాడు పెళ్ళి పందిరి గడ గుంజ దొరక పుచ్చుకుని సాము గరిడీకి మళ్లే అటూ, యిటూ చుట్టూ తిప్పి వూపేస్తున్నాడు. ఇదంతా చూసి మా గుండెలు పీచు పీచుమనడం మొదలెట్టాయి. వొళ్ళంతా కొరడా బారిపోయింది. నోళ్ళు పిడచకట్టుకు పోయాయి. ఏమాసేం చెయ్యడం?-అక్కణ్ణుంచి మర్యాదగా కాళ్ళకు బుద్ధి చెప్పడం తప్పితే గత్యంతరం లేదు. గడియసేపు, అక్కడుండిపోయిన మా చెప్పు జోళ్ళకోసం అటూ యిటూ గాలించాం, గాని అంతలో ఆపింబారీ కాడీలు మా వేపుకూడా పరుగెత్తుకొచ్చేస్తుండడం కనిపించింది. అది చూసి, అమ్మరొయ్య, బతికుంటే అలాంటి ఎన్ని జోళ్ళయినా కొనుక్కోవొచ్చునని, జోళ్ళపైమమకారం వొదులుకుని అక్కణ్ణుంచి మేం అయిగుపురం ఎలాగో తప్పించుకుని ఆ పాపాలుండూ పరుగు లంకించుకున్నాం. ఆ వెంట్రుకవాసి తప్పిందిగాని లేకపోతే ఆవేళ మా వొళ్ళు సైతం తప్పెట గుళ్ళయిపోయేవి!

పుట్టి బుద్ధెరిగిం తర్వాత యిలాంటి గందరగోళం ఎప్పుడూ జరగలేదు. ఇహ మా కా అర్ధరాత్రిగల్ల దారీ, తెన్నూ యేమీ అవుపించలేదు. కంకరరాళ్ళూ, కతకలూ - గోతులూ. కయ్యాలూ, గాట్లూ, దిబ్బలూ, రొంపీ, మట్టీ, మశానం, ఇంకేమీ చూసుకోలేదు. పైగా తీర్థయాత్రలకి బయల్దేరినవాళ్లీ ఈ జోళ్లొకటి లేవాయెను! అయినా యేం జేస్తాం? వెధవ కర్మం.ఓ వేపు కాళ్ళు రక్తాలు కారుస్తున్నాయి. ఎదో కాళ్ళకి తగిలి గబుక్కున ఆగి వెనక్కి తిరిగి చూశాం. ఇంకా యెవడో త్రాష్టంగాడు మమ్మల్ని వెంట తరుముకుంటూ వొస్తూనే వున్నాడు. అది చూసి మేం పరుగు మరీ జోరెక్కించాం.

అలా ఒగర్చుకుంటూ, ఒగర్చుకుంటూ పరుగెత్తుకెళ్ళి గంగాతీరాని కెలాగయితేనేం చేరుకున్నాం. అప్పటికి గాని మాకా దిక్కుమాలినవాళ్ళపీడ వొదిలిందికాదు. అయినా మాలో యెవ్వరికీ నోరు పెగలటల్లేదు. 'బతుకు జీవుడా' అనుకుంటూ ఎవరిమట్టుకి వాళ్ళం కాళ్ళూ చేతులూ బారచాపి, అమాంతంగా ఆ యిసుకలో కూలబడి పోయాం. వొళ్లంతా చెమట గంగా ప్రవాహానికి మళ్లే కారుతోంది. బొబ్బలెక్కిపోయిన మా కాళ్ల వేపు మళ్ళీ ఓ మారు చూసుకు నేసరికి మా కెక్కడాలేని దుఃఖం పెల్లుబికి వొచ్చింది. ఇహ ఆ కాళ్ల నెలా భరించాలో తెలీకుండా వుంది. శుభ్రంగా కోసుకు పోయాయి గీరుకుపోయాయి. ఒక్కోచోట రక్తాలుకారి గడ్డలుకట్టుకు పోయాయి కూడాను. ఇంతకన్నా ఆ పెళ్లి




"స్వర్గమందలి
సుగంధము"

కవి మహాశయుడు స్వర్గమందలి సుగంధము అని వర్ణించియున్నట్టి గులాబీ పరిమళము దివ్యముగా తిరిగి వశపర్చుకొబడి సబ్బులలో రాజా యనదగు పెద్ద-సైజు గోద్రెజ్ నం. 1. యందు యంత్రమూలమున ఇమడ్చబడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్ను, ఆధునిక యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన అధికానుభవమున్ను, ఇతర గోద్రెజ్ సబ్బులతోపాటు ఈ మొదటి కూరగాయల మూనె టాయిలెట్ సబ్బుయందలి సాంప్రదాయంగా పరిశుభ్రపర్చునట్టివిన్ని మార్దవకరమైనట్టివిన్ని పదార్థములను ఇంకా ఎక్కువగా వృద్ధినొందింపజేసినవి.

గోద్రెజ్ నం. 1. టాయిలెట్ సబ్బు
అతి శ్రేష్ఠమైనది మరియు స్వదేశి




డాక్టర్. రవీంద్రనాథ్ టాగూర్:

"ఏ విదేశసబ్బున్నూ గోద్రెజ్ కంటె శ్రేష్ఠమైనది కాదు అని నే నెరుగుదును; మరియు నేను గోద్రెజ్ సబ్బులను వాడుటయే ముఖ్యంశంగా నిశ్చయించుకొన్నాను."

ISTMA

గోద్రెజ్ సబ్బులకు అత్యుత్తమ నామచిహ్నము

# పెళ్ళి సందడి ★

పంగల్లో మమ్మల్నేదో రాలుకి కటిపడేసి కుళ్ళబొడిచినా హాయిగా సయించి పూరుకునేవాళ్ళం. అదే భావుణ్ణు.

ఆ పళాన్ని గంగానదిలోకి దిగి కొన్ని శుభ్రంగా కడుక్కున్నాం. మొహాలపైని కూడా కొన్ని నీళ్ళు చిలకరించుకున్నాం. అప్పటికిగాని మేం మాలోకి రాలేదంటే నమ్మండి. పొట్ట కొంచెం కుదుటపడింది. కాని మమ్మల్ని మరో కొత్తజబ్బు పట్టుకు పీడించడం మొదలెట్టింది. అది పొత్తికోసమే. ఆకలిరోగం—ప్రాణాల్ని రక్షించుకునే నిమిత్తం యింతవరకూ దాన్నసలే మరచిపోయాం. మళ్ళీ అదిప్పుడు మమ్మల్ని దొరకబుచ్చుకుంది. అయినా దాన్ని యేం లాభం చెప్పండి. ఈ రాత్రి జరిగిన హంగామా అంతా, యింతా కాదు. పై పెచ్చు సాయంత్రం నుంచి మేం చేసిన కవాతు తక్కువ తక్కువ కాదుగా! కొన కేలాగో మేం లేచి అక్కణ్ణుంచి నింపాదిగా బయల్దేరాం. ఆ రాత్రికల్లా యే తలమాసిన వాడయినా కాఫీక్లబ్బు తెరుచుకుని వుంటాడా, ఏ కొట్టయినా దొరక్కుండా పోతుందా అని ఆకలి తీర్చుకోడానికి అన్వేషణ ఆరంభించాం. అలా తిరుగుతూ, తిరుగుతూంటే ఆఖరి కేలాగో ఓ నక్కలాటి కాఫీకొట్టు తారసపడింది. కొట్టేమో తీసేవుంది. కాని ఆ కొట్టుదారు పేవో అప్పుడే చాప పరచుకుని, దిండు వేసుకుని నడుం వాల్చేందుకు తయారు అవుతున్నాడు. గబుక్కున ఆ కొట్లోదూరి,—బాబ్బాబూ, నీపుణ్యముంటుంది అప్పుడే పడుకోకు. కొట్లో తినేందుకేమయినా వున్నాయో లేదో చెప్పు" అంటూ ప్రతిమాలుకున్నాం ఆత్రుతగా.

అతగాడు వున్నాయని తెలిపాడు. సోమాసులూ, గులాబ్ జామూ, పూరీలూ!

"సరే అవే పదివేలు. మేం పంచపాండవుల్లా అయిదుగురం వున్నాం. తొందరగా తెరవాయి లేని ఆకల్లో తేగ అవస్థపడుతున్నాం. అవేవో కొంచెం మా మొహాన పారెయ్యి" అన్నాం.

అంత అర్ధరాత్రిగల్లా మా అయిదుగురి కేసి చూసి ఆ కొట్టువాడు పుబలాటంతో పుప్పొంగిపోయాడు. గభాల్న లోపలికెళ్ళి కొన్ని కడుక్కోడానికి మాకు నీళ్ళు పట్టుకొచ్చాడు. తర్వాత బొడ్డాకుల్లో తీసి తీసి టిఫిన్ మాకు వొడ్డించాడు.

కన్ను మూసి తెరిచేంతలో అతగాడు చేసిన వంటకాలన్నీ యిట్టే గారడీలా మాయంచేసి పారేశాం. కడుపునిండా నీళ్ళు తాగి, 'ప్రేవ్' మని తేన్చి "ఎంతయిందిబిల్లు?" అంటూ అడిగాం.

ఆ కొట్టు చిన్నదైనా, కొట్టువాడుమాత్రం లెక్కల్లో బలేగట్టివాడు. మూడునిమిషాల్లో ముమ్మారు వేళ్ళు లెక్కపెట్టి—"ఏడున్నరండి" అన్నాడు టకీమని.

ఈమాట వినేప్పటికి మా ప్రాణాలు పైకెగిరిపోయాయి. మా అందరి జేబుల్లో వున్నడబ్బులు తీసిచూస్తే ముచ్చటగా మూడు రూపాయిలకన్న యెక్కువ లేదాయెను. ఏం చెయ్యడం? ఆఖరికవే ఆ కొట్టువాడి చేతిలో పెట్టి, "చూడుబాబూ, నువ్వు మమ్మల్ని కొట్టుతిట్టు ఏమయినా చేసుకో గాని మాదగ్గర ఇంతకన్న మూడుకోటిలు కూడా లేవు" అని తెగేసి చెప్పాం.

మూడు రూపాయలు చూసేప్పటికి. కొట్టుకొట్టుదారు కళ్ళు వెలవెలా పోయాయి. మనిషి నిలువునా రాతిబొమ్మకిమల్లే నిర్ఘాంతపడి నుంచున్నాడు.

"ఏంచెయ్యడం బాబూ, మా ఖర్మ యిలా యేడ్చింది. మేకల్లాంటి మా కిన్ని తిప్పలొచ్చిపడ్డాయి. ఏదో మావాడి పెళ్ళంటే కలకత్తానించి కాళ్ళకి బలపాలుకట్టుకుని యీవూరికి తగలడ్డాం. ఇంతకూ ఆ పెళ్ళింట్లో పిడికెడన్నం కూడా పెట్టలేరు గాని గుడ్డుకర్రలు పట్టుకు తరిమి తగిలేశారు. అక్కణ్ణుంచి పరుగెత్తుకొచ్చి ప్రాణాలతో బయటపడే సరికి మా తాతలు దిగొచ్చారు. ఇలాంటి ఆపద సమయంలో నీ మిఠాయిలు మా ప్రాణాల్ని నిజంగా నిలబెట్టి రక్షించాయనుకో. లేకపోతే ఆకల్తో 'హరీ'మని యెక్కడో అయిపు లేకుండా చచ్చిపడుండేవాళ్ళం. ఇక్కడికొచ్చి ఇలాంటి ఇరకాటకంలో పడ్డామని మేంమాత్రం కలగన్నామా చెప్పు. అందుకే జేబునిండా డబ్బు తెచ్చుకోలేదు. అసలు పెళ్ళికెళ్ళేప్పుడు డబ్బే అవసరం లేదనుకున్నాం వెర్రిబాగులవాళ్ళం. ఆకలి, అవురావురుమంటూంటే ఈ సంగతులన్నీ తలంపుకొస్తాయా? ఇదిగో ఈ అయిదు రిటర్న్ టిక్కెట్లు మినహా మాదగ్గరింకేమీ లేవు. కాదూ, కూడదూ అంటే వీటినికూడా తీసుకో. కలకత్తాకి కాలినడకనే యెలాగో వెళ్ళిపోతాం. ఏంజెయ్యడం మరి!"

"పోనిస్తురూ—" అన్నాడా పుణ్యాత్ముడు మా కథంతా ఆలకించి; మళ్ళీ మాకు ప్రాణం లేచివొచ్చింది. నింపాదిగా ఆ కొట్లోనుంచి బయటపడ్డాం.

అల్లంతదూరం వెళ్ళాక వెనక్కి తిరిగి చూద్దుంగదా, పాపం ఆ కొట్టువాడింకా కళ్ళు వెళ్ళబెట్టుకుని మావేపే చూస్తున్నాడు." అంటూ ముగించాడు శరత్ బాబు.

సౌరీంద్రనాథ్ యీ కథ నెంతో వుబలాటంగా విన్నాడు. శరత్ బాబు మరో చుట్ట ముట్టించాడు. "నిజం చెప్తున్నా శరత్ దాదా! పెళ్ళిలో మీరుపడ్డ అవస్థలకీ, నేను పడ్డపాట్లకీ, నక్కకీ నాగలోకానికీవున్నంత తేడా వుందనుకుండి. బలే రంజుగావుంది మీకథ" అన్నాడు సౌరీంద్రనాథ్. ★


వచ్చే వారం—
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ వారి
పుస్తక సమీక్ష పోటీ ఫలితాలు